## టెక్సాస్ కానుక ఈ తెలుగు స్ఫూర్తి!

### టెక్సాస్ యూనివర్సిటీలో తెలుగు భాషా దినోత్సవం

IT'S DIY WITH TAX PROS
BY YOUR SIDE.
Get It Right.™
File for FREE ▸
H&R BLOCK
At Home



తెలుగు భాష నేర్చుకోవడం అమెరికాలోని ప్రతి తెలుగు విద్యార్థి ఒక సాంస్కృతిక అవసరంగా భావించాలని, టెక్సాస్ తెలుగు విద్యార్థులు ఇది అమెరికాలోని తెలుగు కుటుంబాలన్నిటికీ అందిస్తున్న సందేశమని తానా ప్రెసిడెంట్ ఎలెక్స్ ప్రసాద్ తోటకూర అన్నారు. టెక్సాస్ యూనివర్సిటీ తెలుగు విద్యార్థుల సంఘం బుధవారం నాడు నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ తెలుగు భాషా దినోత్సవం తమకి కొత్త స్ఫూర్తినిస్తోందని, తెలుగు భాష, సంస్కృతి పట్ల ఈ తరం తెలుగు విద్యార్థులు చూపిస్తున్న ఆసక్తి తెలుగు కోర్సుల పట్ల తమలో చైతన్యాన్ని నింపుతోందని ఆయన అన్నారు.

టెక్సాస్ యూనివర్సిటీలో తెలుగు కోర్సు పెట్టినప్పుడు అయిదుగురు విద్యార్థులు వస్తే అదే గొప్ప అనుకున్నామని, కాని ఇవాళ 30 మంది విద్యార్థులు ఇక్కడ తెలుగు నేర్చుకుంటున్నారంటే, అది ఆశ్చర్యకరమయిన విజయం అని, వినూత్న బోధనా పద్ధతులతో, అంకిత భావంతో డాక్టర్ అఫ్సర్ ఈ విజయం సాధించారని, అలాంటి అధ్యాపకుడు వున్నందుకు యూనివర్సిటీ గర్వపడుతోందని యూనివర్సిటీ ఆసియా శాఖ చైర్మన్ ప్రొఫెసర్ జోయెల్ బ్రెర్టన్ అన్నారు. తెలుగు సంస్కృతికి సంబంధించిన పరిశోధనకి ప్రేరణ ఇవ్వడంలో ఈ కోర్సు విజయవంతం అయ్యిందని, ఆయన అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక అంశాల మీద పరిశోధనకి విద్యార్థులు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు.

టెక్సాస్‌లోని వివిధ నగరాల్లో వున్న తెలుగువారినీ, తెలుగు సంఘాలని కలుపుకొని ఈ తెలుగు కోర్సుని పది కాలాలు నిలపడానికి కృషి చేస్తామని, రెండో తరం తెలుగు వాళ్ళలో తెలుగు భాష పట్ల ఎంత అభిమానం, గౌరవం ఉన్నాయో ఈ కోర్సు విజయం వల్ల అర్థం అవుతోందని ప్రముఖ రచయిత డాక్టర్ విష్ణు బొట్ల లక్ష్మన్న అన్నారు. తానా సౌత్ వెస్ట్ రీజినల్ డైరెక్టర్ మురళి వెన్నం కూడా ఈ సభలో పాల్గొన్నారు.

#### ఉత్తమ తెలుగు విద్యార్థులకు రెండు అవార్డులు

ఆస్టిన్ తెలుగు కోర్సులలో ప్రతిభ చూపించిన ఇద్దరు ఉత్తమ విద్యార్థులకి శాన్ అంటోనియో తెలుగు సంఘం రెండు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని

గోవిందరాజు మాధవ రావు ప్రకటించారు. ఇప్పటికి తానా రెండు అవార్డులని ప్రకటించిందని, వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలో ఈ అవార్డులు ప్రధానం చేస్తామని డాక్టర్ అఫ్సర్ ప్రకటించారు.

ఆస్టిన్ తెలుగు కోర్సులను కొనసాగించడానికి కావలసిన నిధుల సేకరణకు వివిధ నగరాల్లోని తెలుగు సంఘాలతో చర్చలు మొదలుపెట్టామని, అన్ని ప్రాంతాల ప్రతినిధులతో తెలుగు కమిటీ ఏర్పడుతుందని తానా తెలుగు భాషా కమిటీ ఛైర్మన్ రాంకీ చేబ్రోలు చెప్పారు.

### తెలుగు నేర్చుకోవడం గొప్ప అనుభవం

'ఈ కోర్సు తీసుకోక ముందు మా కుటుంబ సభ్యుల మధ్య నేను ఒక అపరిచితుడిలాగా వుండేవాణ్ణి. తెలుగు కోర్సు తీసుకున్నాక కుటుంబం మరింత దగ్గరయ్యింది. ఇప్పుడు అందరం ఒకే భాషలో మాట్లాడుకోవడం తీయని అనుభూతి' అని తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థి వట్టిసప్తు నవీన్ అన్నారు.

'ద్రావిడ భాషల మీద వున్న అభిమానంతో తెలుగు వైపు మళ్లాను. ఆస్టిన్ తెలుగు కోర్సు తీసుకున్నాక ఈ అభిమానం ఇప్పుడు పూర్తిగా తెలుగువైపు మళ్ళింది' అన్నాడు నికోల రజిక అనే రష్యన్ విద్యార్థి. తన పరిశోధనకి తెలుగు బాగా ఉపయోగపడుతుందని నికోలా చెప్పాడు.

### తెలుగు సంస్కృతిపై ప్రసంగాలు

తెలుగు సంస్కృతిపై అవగాహన కలిగించే ఉపన్యాసాలను నెలకి ఒకటి చొప్పున ఏర్పాటు చెయ్యాలని తెలుగు విద్యార్థి సంఘం నిర్ణయించిందని అధ్యక్ష, ఉపాధ్యక్షులు దివ్య యలమంచిలి, దీపికా ముత్యాల చెప్పారు. తెలుగు సాహిత్యం, కళా రంగాల గురించి ఈ ప్రసంగాలు ఉంటాయని వారు చెప్పారు. ఈ సందర్భంగా తెలుగు విద్యార్థి విశాల్ సాఫురప్ప పాడిన త్యాగరాజ కృతులు అందరినీ అలరించాయి.

-

* సిరాశ్రీ రివ్యూ: 'ఏ మాయ చేసావె'
* అసలు 'మాయగాడు' ఎవరు?
* 'అటు-ఇటు' కాకుండా పోయింది!
* రాజా 'ఇంకోసారి' కూడా ఫెయిల్!
* కమలినీకి కజినా?
* రిపోర్టర్ నారాయణ